ప్రజాశక్తి

సోమవారం 4 ఆగస్టు, 2025 5



శ్రీకాకుళం

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహిస్తామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల నమోదు, అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం గురించి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు.



స్విమ్మింగ్ పూల్

స్విమ్మింగ్‌పూల్ మూసేస్తారా?

- పున:ప్రారంభానికి తీవ్ర జాప్యం
- వర్ధమాన క్రీడాకారుల భవిష్యత్ ప్రశ్నార్థకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం నగరంలో శాంతినగర్ కాలనీలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యాన స్విమ్మింగ్ పూల్ నిర్మించారు. 2007లో నిర్మాణం చేపట్టారు. స్విమ్మింగ్‌లో వయసుల కేటగిరీలో శిక్షణ ఇచ్చి, స్విమ్మింగ్ (ఈత) క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారు. జిల్లాస్థాయి పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల కోసం శిక్షణ ఇస్తున్నారు. జాతీయ స్థాయి క్రీడాకారులు సైతం ఈ స్విమ్మింగ్ పూల్‌లో శిక్షణ పొందారు. అటువంటి స్విమ్మింగ్ పూల్‌ను ప్రస్తుతం మూసివే యాలని భావిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాస్థాయిలో ఎంపికైన స్విమ్మింగ్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి కోసం శిక్షణ పొందుతున్నారు. అక్టోబరులో రాష్ట్రస్థాయి పోటీలు ఉన్నాయి. ఈ పోటీలకు ముందు స్విమ్మింగ్ పూల్ మూసివేయాలని ప్రతిపాదన సిద్ధం చేస్తుండటం విమర్శలకు తావిస్తుంది. క్రీడాకారులపై, క్రీడలపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఆందోళన కలిగిస్తుంది. 2017లో శ్రీకాకుళం పట్టణంలోని కోడిరామ్మూర్తి స్టేడియం పనులు ప్రారంభించారు. రెండు ప్రభుత్వాలు మారినా పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మరో పక్క కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా పనుల్లో కదలిక లేదు. ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి కొనసాగుతుంది. ఇదే పరిస్థితి స్విమ్మింగ్ పూల్‌కు సైతం పట్టే అవకాశం ఉందని క్రీడాకారుల ఆందోళన చెందుతున్నారు. నిధులు మంజూరు చేయకుండానే టెండర్లకు పిలవడం, టెండర్ల ఖరారు కాకుండానే పాత నిర్మాణాలు తొలగించటం, టెండర్ గడువులోగా నిర్మాణాల పూర్తి చేయలేకపోవటం సమస్యలుగా మారుతున్నాయి. మరోపక్క స్విమ్మింగ్ పూల్ శీతాకాలంలో డిసెంబరు, జనవరి నెలలో మూచివేస్తుంటారు. ఈ రెండు నెలల్లో మరమ్మతుల పనులు పూర్తి చేయవచ్చు. క్రీడాకారుల శిక్షణ పొందుతున్న సమయంలో స్విమ్మింగ్ పూల్ మూసేచేయాలని ప్రతిపాదన విమర్శలకు భావిస్తుంది. క్రీడాకారులు, విద్యార్థుల సైతం ఈ పద్ధతి పడుతున్నారు. శీతాకాలంలో పనులు నిర్వహించాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ప్రజాప్రతినిధుల సిఫార్సుల ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం స్విమ్మింగ్ పూల్ పనులు ప్రారంభం పేరుతో మూసి వేసే ప్రయత్నం జరుగుతుంది. నిధులు మంజూరు కాకుండానే మూసి వేస్తే మరో కోడిరామ్మూర్తి స్టేడియం పనుల్లా మారుతుందని అంటున్నారు. జిల్లాలో నామమాత్రపు రుసుంతో శిక్షణ ఇస్తున్న ఏకైక స్విమ్మింగ్ పూల్ ఇది. అటువంటి స్విమ్మింగ్ పూల్ అనాలోచితి నిర్ణయాలకు మరుగున పడే అవకాశం కనిపిస్తుంది. క్రీడాకారులు, శిక్షకులు వంటి వారితో కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటే వారి సలహాలు సూచనలు పనికొచ్చేవి, అధికారులు నచ్చిన విధంగా నిర్ణయాలు తీసుకుంటే క్రీడాకారులు నష్టపోతారని క్రీడానిపుణులు అంటున్నారు. క్రీడాకారులు ప్రయోజనాలు కంటే కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్న విమర్శలు సైతం ఉన్నాయి.

నిధులు మంజూరు చేయాలి



స్విమ్మింగ్ పూల్ మరమ్మతులకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయకుండా ఎలా మూసివేస్తారు. క్రీడాకారులకు తర్ఫీదు నిలిపివేయడం మంచిది కాదు. అక్టోబరులో రాష్ట్రస్థాయి పోటీలు ఉన్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎక్కడ సాధన చేస్తారు. అధికారులు పున:ఆలోచన చేయాలి. మరో పక్క కోడిరామ్మూర్తి స్టేడియంలా స్విమ్మింగ్ పూల్ మార్చవద్దు. క్రీడాకారుల భవిష్యత్ కీలకం.

– డి.గోవిందరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి

టెండర్లు పిలిచాం



స్విమ్మింగ్ పూల్ మొత్తం పాడైంది. టైల్స్ ఊడిపోయాయి. మొత్తం మరమ్మతులు చేయవలసిన అవసరం ఉంది. లేదంటే క్రీడాకారులు గాయపడే అవకాశం ఉంది. రూ.32 లక్షలతో టెండర్లు పిలిచాం. టెండర్ల ఖరారు అయితే మరమ్మతులు ప్రారంభిస్తాం. గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం. జాప్యం జరగనివ్వం.

– డాక్టర్ కల్లేపల్లి శ్రీధరరావు, డిఎస్‌డిఒ



స్విమ్మింగ్ పూల్ ప్రధాన గేటు



అభివాదం చేస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు కార్మికుల పక్షం

ప్రజాశక్తి- లావేరు

సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతుందని సిఐటియు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డి.గోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు అన్నారు. సిఐటియు యూనియన్‌లో శాంపిస్టన్స్ ప్లాంట్- 3 కార్మికులు 60 మంది చేరారు. దీంతో మండలంలోని బుడుమూరులో ప్రయివేటు కళ్యాణ మండపంలో శాంపిస్టన్స్ ప్లాంట్-3 యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.వి.రమణ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్లాంట్ 3 యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.వి.రమణ, ప్రధాన కార్యదర్శి వై.ఆదినారాయణ మాట్లాడుతూ శ్యాంపిస్టన్ ప్లాంట్-3లో సిఐటియు యూనియన్ ఏర్పాటు కోసం అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నామన్నారు.

యూనియన్ ఏర్పాటు చేసి సుదీర్ఘకాలం సమ్మె నడిపి కార్మికులందరికీ వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, నూతన వేతన ఒప్పందాలు చేసిన ఘనత సిఐటియుకే ఉందని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా కార్మిక హక్కుల కోసం నికరంగా నిలబడిన సంఘం సిఐటియు అని అన్నారు. చేరిన కార్మికులందరికీ పేరుపేరున అభినందనలు తెలియజేస్తూన్నామని, మరిన్ని ఐక్య ఉద్యమాలు చేయలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.శ్రీనుబాబు, పి.దుర్గాప్రసాద్, ఎం.శ్రీను, పి.మహేష్, కె.అప్పలనాయుడు, ఎల్.చక్రీధర్, జె.వెంకటసూరి, ఎం.నాగభుషణ, డి.నారాయణరావు, కె.భాస్కరావు, గోవిందరావు, కె.నాగార్జున, డి.ఆనంద్ పాల్గొన్నారు.

నేడు పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.నారాయణరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. పదో తరగతి మార్కులు, ఇతర రిజర్వేషన్ రోస్టర్ నిబంధలు మేరకు స్పాట్ ప్రవేశాలు కల్పిస్తామని అన్నారు. కళాశాలలో సివిల్‌లో ఒకటి, మెకానికల్‌లో మూడు, సిసిసిలో 25 ఖాళీలు ఉన్నాయన్నారు. స్పాట్ అడ్మిషన్లకు ప్రభుత్వ రాయితీలు ఫీజు రీయింబార్స్‌మెంట్, స్కాలర్ షిఫ్‌లు వర్తించవని అన్నారు. దరఖాస్తు రుసం పాలిసెట్ అర్హత మార్కులు పొందిన ఒసి, బిసిలకు రూ.700, ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.250, పాలిసెట్ రాయని వారు, అర్హత మార్కులు సాధించని వారికి ఒసి, బిసిలకు రూ.1100, ఎస్‌సి, ఎస్‌టిలకు రూ. 350, ట్యూషన్ ఫీజు రూ.4700గా చెప్పారు. నాన్ ఇంజినీరింగ్ బ్రాంచ్ సిసిపిని ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

అరసవల్లి సూర్యనారాయణ స్వామి, శ్రీకూర్మనాథస్వామి ఆలయాలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం సందర్శించారు. వేద పండితులు ఆమెకు స్వాగతం పలికారు. అధికారులు ఆలయాల ప్రాముఖ్యతను మంత్రికి వివరించారు. అరసవల్లి ఆలయంలో గోడలపై ఉన్న మ్యూరల్ పెయిటింగ్ గురించి తెలియజేశారు. శ్రీకూర్మం ఆలయ కార్యనిర్వాహక అధికారి నరసింహనాయుడు మంత్రికి శ్రీకూర్మనాథస్వామి చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయం ప్రాముఖ్యతను తెలియజేసే చిత్రాలు భద్రత, ఆలయం అభివృద్ధి తదితర వాటిపై దేవాదాయశాఖ మంత్రితో మాట్లాడతానన్నారు. శ్రీకూరంలో అధికారులు, స్థానిక నాయకులు మంత్రకి ఘన స్వాగతం పలికారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రికి జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి స్వాగతం పలికారు. మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఉన్నారు.



కూటమి ప్రభుత్వం మళ్లీ దగా

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి- నరసన్నపేట

ఎన్నికల ముందు రైతుకు రూ.26 వేలు ఇస్తామని ఊదరగొట్టి, ఇప్పుడు 14 నెలల తర్వాత కేవలం ఏడున్నర లక్షల మందికే అన్నదాత సుఖీభవ పంపిణీ చేపట్టిన కూటమి మరోసారి రైతులను మోసం చేస్తోందని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. గతేడాది రూ.10,716 కోట్ల రైతు సాయం ప్రభుత్వమే ఎగనామం పెట్టిందని ఆరోపించారు. దర్శి ప్రాంతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కార్యక్రమాన్ని సినిమాలా అభివర్ణిస్తూ... 'సెట్టింగ్ వేసి, మంచాలకు పచ్చరంగు కొట్టి నాటకం ఆడుతున్నారని' అన్నారు. రైతుకు పంట బీమా లేదు, మద్దతు ధర లేదని అన్నారు. ఎరువులు లేవు, పురుగు మందులు అందుబాటులో లేవు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా వైసిపి ప్రభుత్వంలో అందించిన సేవలు ఇప్పుడు కనుమరుగయ్యాయని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితిని నిరసిస్తూ సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలో అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. రైతును దగా చేస్తున్న కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దు

ఎండిఎం జిల్లా గౌరవాధ్యక్షులు మహాలక్ష్మి



నినాదాలు చేస్తున్న మహాలక్ష్మి

ప్రజాశక్తి- కంచిలి

మధ్యాహ్న భోజన పథకంలో సామూహిక వంటశాలల (సెంట్రలైజ్డ్ కిచెన్) విధాన ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కె.కౌసల్య అధ్యక్షతన కంచిలి మండల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో అనేక మార్పులు తీసుకొస్తుందని అన్నారు. అందులో భాగంగా సామూహిక వంటశాలల పేరుతో మండలానికి రెండు చోట్ల కిచెన్లు ఏర్పాటు చేసి ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని అన్నారు. గతంలో కూడా కొన్నిచోట్ల ఇస్కాన్, హరే రామ హరే కృష్ణ, అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి ఇది విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తీవ్ర నష్టం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితి నిర్ణయాలు వల్ల మధ్యాహ్న భోజనం పథకం తీవ్ర గందరగోళంగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోగా ప్రైవేటు సంస్థల జోక్యం పెరిగి విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ ప్రతిపాదన తీసుకొచ్చినప్పుడు మధ్యాహ్న భోజన నిర్వహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. అప్పుడు ఈ ప్రతిపాదన విరమించుకున్నారని, మరలా కూటమి ప్రభుత్వం అదే అనాలోచిత విధానాన్ని అవలంబిస్తుందని అన్నారు. ఇది అమలైతే కచ్చితంగా విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ నెలలో నిర్వహించనున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర, జిల్లాస్థాయి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కె.పార్వతి, దాలమ్మ, భారతమ్మ, చింతామణి, జమున, జమ్మాలు పాల్గొన్నారు.

మంచినీళ్లపేటలో ఉద్రిక్తత



వివాదం సద్దుమణిగిస్తున్న ఎస్ఐ నిహార్

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని మంచినీళ్లపేటలో ఆదివారం బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు రచ్చ చేశారు. మాజీ మంత్రి, వైసిపి డాక్టర్ల సెల్ రాష్ట్ర అధ్యక్షులు సీదిరి అప్పలరాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రచ్చ వీధిలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు వంక లక్ష్మయ్య చంద్రబాబు మోసాలను ఎండగడుతూ ఆడబిడ్డ నిధికి చంద్రబాబు మంగళం పాడేశారని అన్నారు. సీదిరి అప్పలరాజు మన కోసం జెట్టీ తీసుకొచ్చి సంప్రదాయ తెప్పలకు కూడా మత్స్యకార భరోసా ఇప్పించి అండగా నిలిచిన అలాంటి నాయకుల వెనుక మనమంతా ఉండాలని మాట్లాడారు. దీనిని విన్న వెనుక వైపు నుంచి వచ్చిన టిడిపి నాయకులు గుళ్ల చిన్నారావు, వల్లభరావు, సోడిపిల్లి దీనారావు, సిరమయ్య, బుంగ వరయ్య, బారికయ్య, జి.తారకేశ్వరరావు, బారికయ్య వచ్చి తగాదాకు దిగారు. అక్కడే ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి నేతలకు ధీటుగా బదులిచ్చారు. రచ్చ చేసేందుకు వచ్చిన వారిను అడ్డుకున్నారు. కాసేపు ఇరు గ్రుపుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తోపులాట చోటు చేసుకుంది. రచ్చ చేస్తే ఊరుకునేది లేదని ఇక్కడ నుంచి వెల్లిపోవాలంటూ టిడిపి నాయకులు వైసిపి నాయకులకు హెచ్చరించారు. విషయం తెలుసుకున్న వజ్రపుకొత్తూరు ఎస్ఐ బి.నిహార్ తన సిబ్బందితో వచ్చి ఇరు గ్రూపులను చెదరగొట్టారు. ఇరు పార్టీల నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీంతో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం మధ్యలో నిలచిపోయింది. అయితే తాము కార్యక్రమం చేసుకుంటామని అవకాశం ఇవ్వాలని ఎస్ఐను కోరారు. ఇప్పుడు అవకాశం లేదని, మరో రోజు చెప్పాలని అనడంతో తాము శనివారం కార్యక్రమం చేపడతామని చెప్పారు. ఆ రోజు తమకు మైక్ పర్మిషన్ కావాలంటూ వైసిపి నాయకులు కోరారు. దీంతో వివాదం సద్దుమనిగింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉదయ్ కుమార్, వైసిపి జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం కన్వీనర్ ఇరోతు హేమంత్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి రాజారావు, కార్యదర్శి దున్న బాలరాజు, గోరకల విశ్వనాథం పాల్గొన్నారు.

దళితులకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తాం



ఆక్రమిత స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- జలుమూరు

దళితలు భూములు ఆక్రమించి వారికి అన్యాయం చేస్తే ఉద్యమిస్తామని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం, సిఐటియ సీనియర్ నాయకులు ఆర్.సురేష్‌బాబు హెచ్చరించారు. దళితునికి ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోని నిర్మాణాన్ని తొలగించి సెంటు స్థలాన్ని పెత్తందారుడు ఆక్రమించిన ఘటనలో వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని టెక్కలిపాడులో ఆక్రమణకు గురైన స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే గ్రామంలో దివ్వలస రమణకి 1976లో ప్రభుత్వం ఇచ్చిన 5 సెంట్ల నివాసిత స్థలంలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పక్కా ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నారన్నారు. ఆ ఇంటి పెరటి పునాదిని ప్రొక్లెయినర్‌తో పెకిలించి ఒక సెంటు స్థలాన్ని తన వ్యవసాయ భూమిలో గ్రామ పెత్తందారు చెంచల కృష్ణమూర్తి కలుపుకొన్నాడని దివ్వలస రమణ ప్రజా సంఘాల నాయకులకు మొరపెట్టుకున్నాడు. ఈ దురాక్రమణ తొలగించి తన పెరటి స్థలం తనకు ఇప్పించమని గత ఏడు నెలలుగా మండల, జిల్లాస్థాయి అధికారులను పలుమార్లు కలిసినా న్యాయం జరగలేదని వాపోయాడు. ఎవరో కొందరు అధికారులు ఇటీవల వచ్చి ఆక్రమించిన భూమి పరిశీలించకుండా పంట కాలువ, రోడ్డుకు చెందిన స్థలం అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశాడు. సింహాచలం మాట్లాడుతూ జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఆక్రమించిన స్థలం ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా దళితునికి ఇప్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు రాజకీయ, ఆర్థిక బలాలు ఉన్న వారి ఒత్తిళ్లకు లొంగి దళితునికి న్యాయం చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘ నాయకులు కాల నర్సింహులు, సవరయ్య, తలసముద్రం మోహనరావు పాల్గొన్నారు.

విద్యాశాఖలో విలీనం చేయాలి



మాట్లాడుతున్న కాంతారావు


ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ త్వరలో చలో విజయవాడ నిర్వహిస్తామని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు బి.కాంతా రావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, తక్షణమే హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. గతంలో జరిగిన సమ్మె ఒప్పందాలను అమలు చేసి వేతన పెంచాలన్నారు. ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు ఇపిఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ సెలవులు, హెల్త్ కార్డులు వంటి హక్కులు కల్పించాలన్నారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతికి మార్చాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కెజిబివిలో ప్రిన్సిపాళ్లపై రాజకీయ ఒత్తిడిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయ దుర్వినియోగానికి గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా నాయకులు ఎల్.వి.రమణ, ఎం.ఉమాపతి, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

3.60 లక్షల ఎకరాల్లో వరినాట్లు

- ఎరువుల కొరత లేకుండా సరఫరా
- జిల్లాలో 2,19,100 మందికి 'అన్నదాత సుఖీభవ'
- వ్యవసాయశాఖ అధికారి కె.త్రినాథస్వామి





ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఖరీఫ్ సజావుగా ప్రారంభమైందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.త్రినాథస్వామి అన్నారు. విత్తనాల సమస్య లేకుండా అందజేస్తున్నామని అన్నారు. అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎరువుల సమస్యపై ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం కింద 2,79,100 మంది రైతులకు రూ.186 కోట్లు లబ్ధికూరుతుందన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మొదటి విడత సాయం కింద రూ.ఏడు వేలు రైతులు ఖాతాలో ఈ నెల 2న నుంచి జమవుతున్నాయన్నారు. ముఖాముఖిలో భాగంగా 'ప్రజాశక్తి'కి పలు అంశాలను వెల్లడించారు.

? ఖరీఫ్ వరి సాగు ఎంత పూర్తయింది?

ప్రస్తుతానికి 3.60 ఎకరాల్లో వరి సాగు పూర్తయింది. వంశధార, నాగావళి ఇతర సాగునీటి ఆయకట్టు ప్రాంతాల్లో దాదాపుగా వరిసాగు పూర్తయింది. వర్షాధార ప్రాంతాల్లో సైతం చాలా వరకు పూర్తయింది. ఈ ఏడాది వర్షాలు సైతం అనుకూలించాయి. ఖరీఫ్ ప్రస్తుతం సజావుగా ముందుకు సాగుతుంది.

? అవసరం మేరకు ఎరువులు సరఫరా చేశారా?

ఎరువులు సాగు విస్తీర్ణం బట్టి ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. రైతు సేవాకేంద్రాలు, ప్రైవేట్ డీలర్స్ వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్మకం కొనసాగుతుంది. కొరత సమస్య లేకుండా డిమాండ్ మేరకు సప్లై అవుతుంది. ఎకరా వరికి 75 కిలోల యూరియా, 50 కిలోల డిఎపి, 35 కేజీలు పటాస్ అవసరం. ఈ మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయి. సమస్య ఉంటే ఫోన్ నంబరు 9121863788 సప్రదించవచ్చు. అవసరానికి మించి ఎరువులు వినియోగించవద్దని, ఇలా చేయడం వల్ల భూసార తగ్గి, దిగుబడిపై ప్రభావం చూపటం, చీడపీడలు వ్యాపించడం వంటి సమస్యలు ఉంటాయన్నారు.

? యాజమాన్య పద్ధతులపై ఎటువంటి అవగాహన కల్పిస్తున్నారు?

ఎరువుల వినియోగం, పురుగుల మందులు వాడకం మోతాదు మించకుండా వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నాం. పొలంబడులు నిర్వహించి క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాల సహాయకులు అవగాహన కల్పిస్తున్నారు. తెగుళ్ల వంటివి ఉంటే పరిష్కార మార్గాలు తెలియజేస్తున్నాం.

? ఎంత మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేశారు.

జిల్లాలో ఈ ఏడాది 9,800 మందికి సిసిఆర్‌సి గుర్తింపు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ముందుకు సాగాం. దాదాపుగా లక్ష్యానికి చేరువలో అందజేశాం. అర్హులందరికీ అందజేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

? ఏయే పరికరాలను అందించారు?

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు రొటోవేటర్లు ట్రాక్టర్లను ఉపయోగించి వాడే యంత్ర పరికరాలు, బ్యాటరీ స్ప్రేయర్లు పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు వంటి పరికరాలను అందించాం. జిల్లాలో రూ.287.20 లక్షల విలువ కలిగిన 1773 యూనిట్లను అందించాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఇ ప్పటివరకు రూ.207.09 లక్షల విలువ కలిగిన 1397 పరికరాలను పంపిణీ చేశాం. రైతుల్లో వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కల్పిస్తున్నాం. డ్రమ్ సీడర్ సాగు వంటి వాటిపై రైతులను చైతన్యపరుస్తున్నాం.

ఆక్రమించుకో... అద్దెలు దండుకో!

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి పట్టణంలో విచిత్ర సాంప్రదాయం విస్తరిస్తుంది. పట్టణంలోని ప్రధాన మార్గాల్లో ఉన్న రోడ్డు కిరువైపులా ఉన్న స్థలాలను ఆక్రమించుకుని వాటి స్థానంలో తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం చేసుకునేందుకు అద్దెలు వసూళ్లు చేస్తున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పట్టణంలో పాత జాతీయ రహదారిని ఆనుకుని రైల్వేగేటు ప్రాంతం, ఇందిరాగాంధీ కూడలి, ఆర్‌టిసి బస్టాండ్, పిఆర్ కార్యాలయం గోడను ఆనుకుని ఆక్రమించుకున్నారు. వాటి స్థానంలో తోపుడుబండ్లు వ్యాపారం జరుగుతుండేది. అయితే వీటన్నింటికీ టెక్కలి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి తన స్వాధీనంలో ఆక్రమిత స్థలాలు ఉన్నాయని, నెలకు, రోజు వారి చొప్పున అద్దెలు చెల్లించాలని బాహాటంగా చెబుతున్నారు. ముక్కుపిండి అద్దె వసూళ్ల చేయడం గమనార్హం. దీనిపై తోపుడు బండ్ల వ్యాపారస్తులు, రోడ్డు కిరువైపులా రోడ్డుని ఆక్రమించుకుని చిల్లర వ్యాపారం చేసుకుంటున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, రోడ్డు కిరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలమని, అటువంటి దానిపై ప్రయివేట్ వ్యక్తి ఆజమాయిషీ చలాయించి అద్దెలు వసూళ్లు చేయడం చూస్తుంటే టెక్కలి పంచాయతీ, రెవెన్యూ, పోలీసు అధికారుల తీరుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

తప్పుడు ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి- పలాస



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

సోషల్ మీడియాలో తనపై, తన కుటుంబంపై పెడుతున్న పోస్టులు తనకు ఎంతగానో బాధ పెడుతున్నాయని, ప్రతిపక్షంలో ఇబ్బంది పడ్డామని, ప్రస్తుతం అధికార పక్షంలో ఇబ్బంది పడుతున్నామని, తప్పు చేస్తే మాజీ మంత్రైనా అరెస్టు తప్పదని ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియాలో మహిళలను లక్ష్యం చేస్తూ... చేస్తూ విమర్శిస్తున్న వారిని శిక్షించేందుకు ఒక చట్టం తీసుకురావాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను మీడియా ద్వారా కోరారు. సోషల్ మీడియాను అదుపులోకి పెట్టేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. మండలంలోని సున్నాదేవికి చెందిన దున్న బాలకృష్ణ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సిఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్న, తన పైన సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

యోగా జీవితంలో ఒక భాగం కావాలి

నరసన్నపేట : యోగా సాధన అనే ప్రక్రియ జీవితంలో ప్రతి ఒక్కరికీ భాగం కావాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి యోగా పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి యోగాను ఒక అలవాటుగా చేసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు రోగాలకు దూరంగా ఉంటాయని అన్నారు. యోగా పోటీలు విజయవంతంగా కొనసాగాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్య శిబిరం

వైద్య శిబిరానికి స్పందన

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురంలో స్నేహితులు దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రి ప్రతినిధులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ వైద్యులు బాలసూర్యప్రకాష్, దివిజ, జగదీష్‌లు 500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు పూజారి శైలజ, ఉప్పాడ జయరాం, ఎంపిటిసి మాజీ సభ్యులు కోట నాగస్వామి పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళ్లస్తున్న అభిమానులు

వాసుదేవ సమాజ నిర్దేశకులు

ప్రజాశక్తి- సోంపేట

వాసుదేవ మాస్టారు సమాజ నిర్దేశకులని వక్తలు కొనియాడారు. మందస మండలం భైరిసారంగపురంలో వాసుదేవ్ మాస్టారు సంతాప సభ ఎపి విశ్రాంత ఉద్యోగుల సంఘం, మందస మండలశాఖ ఆధ్వర్యాన ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష, కార్యదర్శులు అంపోలు త్రినాథరావు, వాయిలపల్లి నారాయణరావు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, మందస మండల పరిషత్ అధ్యక్షులు డొక్కరి దానయ్య, అభిమానులు, శిష్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసుదేవం మాస్టారు మారుమూల ప్రాంతంలో పుట్టినప్పటికీ ఉపాధ్యాయునిగా, విద్యాశాఖ అధికారిగా, సాహితీవేత్తగా సమాజానికి ఆదర్శప్రాయ దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ కంచరాన ఆనందరావు, ఎంపిటిసి ఎం.షణ్ముఖరావు, టిడిపి నాయకులు మట్ట మాధవరావు, న్యాయవాది సర్వేశ్వరరావు, ఎంఇఒ ఎస్.విశ్వనాథం, సిహెచ్.శ్రీనివాసరావు, డాక్టర్లులు నర్తు కృష్ణంరాజు, శ్రీకాంత్, విశ్రాంత ఎంపిడిఒ సూర్యనారాయణ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు పాల్గొన్నారు.

మహిళకు తీవ్ర అస్వస్థత

టెక్కలి రూరల్ : మండలంలోని డమర సమీపంలోని ఓ చెట్టు వద్ద ఆదివారం గుర్తు తెలియని మహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. సదరు మహిళ నోట్లో నుంచి నురుగ రావడాన్ని గమనించిన స్థానికులు 108కి సమాచారం అందజేశారు. వాహనంతో సిబ్బంది వచ్చి టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా మహిళ వివరాలు తెలియరాలేదు.



అస్వస్థతకు గురైన మహిళ

గిరిజనులకు బస్సు సేవలు దూరం

ప్రజాశక్తి- మెళియాపుట్టి



నేలబొంతుకు వెళ్లే రోడ్డు

జిల్లాలో గిరిజన జనాభాలో మొదటి స్థానం కలిగిన మెళియాపుట్టి మండల గిరిజనులకు ఆర్‌టిసి బస్సు సేవలు అందడం లేదు. దీంతో మారుమూల ప్రాంతపు గిరిజనులు కిలోమీటర్లు కొద్ది నడుచుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. రోడ్డు సౌకర్యం ఉన్న బస్సు సౌకర్యం లేక ఆటోలు, ఇతర వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. పలాస- మెళియాపుట్టి రోడ్డు నుంచి సవరపోలూరు వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర రోడ్డు సౌకర్యం ఉన్నా ఈ రహదారిలో బస్సు సౌకర్యం లేవు. అలాగే మెళియా పుట్టి-నేలవంతు వరకు 12 కిలోమీటర్ల మేర రహదారి సౌకర్యం ఉన్న ఈ రూట్లో టెక్కలి- నేల బొంతు ఉన్న బసౌకర్యాన్ని కొన్ని నెలలుగా నిలిపి వేయడంతో ఈ ప్రాంత గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రహదారి సౌకర్యం ఉన్న బాణాపురం మీదుగా భరణి కోట ప్రాంతానికి బిటి రోడ్డు సౌకర్యం ఉంది. బస్సు సౌకర్యం లేక ఈ ప్రాంతంలోని 20 గ్రామాలకు బస్సుసేవలు నోచుకోవడం లేదు. గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు పలాస టెక్కలి డిపో అధికారులు దృష్టి సారించాలని ఈ ప్రాంతపు గిరిజనులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం ఉన్న బస్సు సౌకర్యాలకు దూరంగా ఉన్నాం. అత్యవసర సమయాల్లో నానా ఇబ్బందులు పడుతున్నాం. డివిజన్ కేంద్రానికి వెళ్లేందుకు 40 కిలోమీటర్లు, మండల కేంద్రానికి వెళ్లేందుకు 20 కిలోమీటర్ల మేర కాలిబాటన ఆటోలపై ఆధారపడుతున్నాం. మెళియాపుట్టి మండలంలో దాదాపు 100పైగా గిరిజన గ్రామాల ప్రజలు ఆర్‌టిసి సేవలకు దూరంగా ఉంటున్నారు.

- జి.జనార్థన, గొట్టిపల్లి సర్పంచ్ ప్రతినిధి

చిన్నచూపు తగదు



గిరిజన గ్రామాల అభివృద్ధిపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారు. ఉన్న బస్సు సేవలను నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఆర్‌టిసి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి.

- సవర రంగారావు, సర్పంచ్ భరణికోట

నాగావళిలో పడి విద్యార్థి మృతి



దుర్గా ప్రసాద్ మృతదేహం (ఇన్‌సెట్‌లో దుర్గా ప్రసాద్ ఫైల్)

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని లాభాం గ్రామ సమీపంలోని నాగావళి నదికి ఆదివారం స్నానానికి వెళ్లి విద్యార్థి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాలకొండ పట్టణంలోని బల్లంకి వీధికి చెందిన శాసుబిల్లి దుర్గాప్రసాద్ (19) ఐదుగురు స్నేహితులతో ఆదివారం ఉదయం లాభాం గ్రామ సమీపంలోని నాగావళి నదిలో స్నానానికి వచ్చారు. ఆరుగురు స్నేహితులు కలిపి ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కేరింతలతో స్నానాలు చేశారు. అయితే ప్రమాదవశాత్తు సాసుబిల్లి దుర్గాప్రసాద్ లోతులో చిక్కుకుపోయి కేకలు వేశాడు. ఇది గమనించిన స్నేహితులు స్నేహితుడు దుర్గాప్రసాద్‌ను కాపాడే ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నం విఫలం కావడంతో పక్కనే ఉన్న లాబాం గ్రామస్తులకు విషయం తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కాపాడేందుకు నదిలోకి దూకి దుర్గాప్రసాద్‌ను ఒడ్డుకు చేర్చారు. అప్పటికే దుర్గాప్రసాద్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

పాలకొండలో విషాదఛాయలు

పాలకొండ పట్టణంలోని బల్లంకి వీధికి చెందిన సాసుబిల్లి దుర్గాప్రసాద్ నదిలో పడి మృతి చెందిన విషయం పట్టణంలో వ్యాపించింది. దుర్గాప్రసాద్ తండ్రి రాము తాపీమేస్త్రిగా పట్టణంలో అందరికీ సుపరిచితుడు. దుర్గాప్రసాద్ పట్టణంలోని తమ్మి నాయుడు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకును రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నత చదువులు చదివించాలని, ప్రయోజకుడిని చేయాలని తల్లిదండ్రులు రాము, భారతిలు ఎన్నో కలలుగన్నారు. అయితే మాఆశ తీరకుండానే తమ కుమారుడు మృత్యువాత పడ్డాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా రోధిస్తున్నారు. ఎంతో చలాకీగా కలుపుకోలుగా ఉండే దుర్గాప్రసాద్ ఇలా మృత్యువాత పడడంతో పాలకొండ పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి.

పుస్తెలతాడు చోరీ

ఎచ్చెర్ల: మండల పరిధిలో ఫరీద్‌పేట పంచాయతీకి చెందిన ఎల్లపంతుల వరలక్ష్మికి చెందిన రెండు తులాల బంగారపు పుస్తెలతాడును గుర్తుతెలియని దుండగులు ఆదివారం ఉదయం తెంపుకెళ్లారు. ఎస్ఐ వి.సందీప్ కుమార్ తెలిపిన వివరాల మేరకు వరలక్ష్మి ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేసేందుకు వెళ్తుందని ఈ క్రమంలో దుండగులు తెల్లవారి 6:30 సమయంలో కాలనీలో గల ఒకటో నెంబర్ రోడ్డులో నడుచుకొని వెళ్తుండగా వెనకనుంచి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మెడలోని పుస్తెలతాడు తెంపుకొని పారిపోయాడని తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు నమోదు చేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

- ఐదు తులాల బంగారం, 450 గ్రాముల వెండి స్వాధీనం
- కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అప్పారావు



నిందితులను ప్రదేశపెట్టిన డిఎస్‌పి వెంకట అప్పారావు

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ పరిసర గ్రామాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లలో పలు చోరీలకు పాల్పడిన ఐదు తులాల బంగారం, 450 గ్రాములు వెండి స్వాధీనం చేసుకుని ఒడిశా రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అప్పారావు తెలిపారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రానికి చెందిన సంతోష్ సాహు, రాజ్ కుమార్ సేతీ, బబుల్ల సేతీలు చోరీ చేసిన బంగారం విక్రయించేందుకు కాశీబుగ్గ వస్తుండగా కోసంగిపురం కూడలి అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి ఐదు తులాల బంగారం, 450 గ్రాములు వెండి, రూ.8 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కాశీబుగ్గ వివేకానంద కాలనీ, లక్ష్మీపురం, పెద్ద నారాయణపురం గ్రామాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లలో చోరీకి పాల్పడ్డారని అన్నారు. రెండు చైన్ స్నాచింగ్ కేసుల్లో నేరాలకు పాల్పడ్డారని తెలిపారు. గతంలో వీరు ఆంధ్రా, ఒడిశా ప్రాంతాల్లో మోటారు సైకిళ్ల దొంగతనం చేసిన నేరానికి ఒడిశాలో జైలులో శిక్ష అనుభవించినట్లు పేర్కొన్నారు. బెయిల్‌పై భయటకు వచ్చి మళ్లీ దొంగతనాలకు పాలడుతున్నారన్నారు. పలు ఇళ్లల్లో దొంగనం కేసులపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు అందిన ఫిర్యాదులు మేరకు తమ వద్ద ఉన్న టెక్నాలజీని వినియోగించి నింధితులను పట్టుకున్నామని తెలిపారు. ఈ నిందితులు ముందుగా తాళం వేసి ఉన్న ఇళ్ల ప్రాంతాల్లో రెక్కి నిర్వహించి నేరాలకు పాల్పడేవారని అన్నారు. ఈ కేసులు ఛేదించిన సిఐ పి.సూర్యనారాయణ, ఎస్ఐ ఆర్.నర్శింహమూర్తి, హెచ్‌సిలు ఎ.శ్రీనివాసరావు, గవరయ్య, కానిస్టేబుళ్లు ఉషాకిరణ్, నీలకంఠంలకు అభినందించారు.

చంద్రబాబును నమ్మితే మోసం గ్యారంటీ

పలాస: చంద్రబాబు నమ్మినవాళ్లకి మోసం గ్యారంటీ అని ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ అన్నారు. మండలంలోని లొద్దభద్రలో ఆదివారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పోస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తలగాన శ్రీరాములు, వైసిపి మండల అధ్యక్షుడు దువ్వాడ రవికుమార్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కొర్ల శివకృష్ణ, ఎంపిటిసి బమ్మిడి దుర్యోధన పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని భైరిపురం, రాజపురం గ్రామాల్లో ఆదివారం బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపారు. అనంతరం భైరిపురంలోని రామాలయ వద్ద ఎంపిపి నిధులతో వేసిన తాగునీటి బోరును ప్రారంభించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, నాయకులు పుల్లటి జగదీశ్వరరావు, పుల్లట రాజేష్, ఎస్.కృష్ణారావు, ఎన్ని అశోక్, ప్రియ ఆనందరావు, ఎలమంచి నీలయ్య పాల్గొన్నారు.



కవిటి : బోరుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి ప్రతినిధి ప్రకాష్

పొందూరు: ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, వైసిపి మండల అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి అన్నారు. గోకర్ణపల్లి, గోరింట, తాడివలస, లచ్చయ్యపేట, తుంగపేటలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నాయకులు చింతాడ సత్య ప్రసాద్, గాడు నాగరాజు, గుడ్ల మోహన్, కిల్లాన సూర్యారావు, పైడి నాగభూషణ్, బొడ్డేపల్లి ప్రసాద్, జమ్మి నాయుడు, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న బాబూరావు

నవోదయ శిక్షణా తరగతులు ప్రారంభం

సోంపేట: మండలంలోని మామిడిపల్లి భగత్ సింగ్ గ్రంథాలయం ఆధ్వర్యాన నవోదయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధ్యక్షుడు లండ బాబూరావు తెలిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాల వద్ద ఆదివారం శిక్షణ తరగతులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవోదయ శిక్షణా తరగతులను 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. రోజూ శిక్షణా తరగతులు గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు. మామిడిపల్లి రైతు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జుత్తు సింహాచలం, మద్రి లోకనాథం, మామిడిపల్లి, పూర్వ విద్యార్థి సంఘ గౌరవాధ్యక్షులు సాహుకారి కోదండరాం, గ్రంథాలయం గౌరవాధ్యక్షులు గోరకల నాగేశ్వరరావు, సలహాదారులు కల్లేపల్లి గోపి, ప్రధాన కార్యదర్శి గేదెల ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు పాతిని ప్రసాద్, కోశాధికారి గోరకల సింహాచలం, సహ కార్యదర్శి లక్కోజీ మేఘనాథం, గార వాసు పాల్గొన్నారు.



అవార్డు స్వీకరిస్తున్న శోభారాణి

హర్షవల్లి లయన్స్‌క్లబ్‌కు అవార్డు

శ్రీకాకుళం సిటీ: విశాఖపట్నంలో ఒక ప్రైవేట్ హాల్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పదవీ ప్రమాణస్వీకారం ఉత్సవం, అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవల్లి లయన్స్‌క్లబ్‌కు ఉత్తమ సేవలు అందించినందుకు మూడు ప్రత్యేక అవార్డులను అందజేశారు. ఒకే క్లబ్ నుంచి నలుగురు సభ్యులకు పదవులను లయన్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్‌లో కేటాయిం చటం విశేషం. డాక్టర్ చింతాడ కృష్ణమోహన్ రీజియన్ చైర్మన్‌గా, వావిలపల్లి జగన్నాథ నాయుడు క్విజ్ కాంపిటీషన్స్ జిల్లా చైర్మన్‌గా, కరణం శోభారాణి పార్కుల అభివృద్ధి జిల్లా చైర్మన్‌గా, కెవిఎస్‌వి ప్రసాద్ (హారిక ప్రసాద్) అడాప్షన్ జిల్లా చైర్మన్‌గా నియమితులయ్యారు.

ఎంఇఒగా వాగ్దేవి

పొందూరు: మండల విద్యాశాఖాధికారి (ఎఫ్ఎసి)గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం. వాగ్దేవిని నియమించారు. ఇటీవల వాగ్దేవి శ్రీకాకుళం ఉన్నత పాఠశాల నుంచి పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం లావేరు ఎంఇఒ-1 గా పనిచేస్తున్న వాగ్దేవిని పొందూరు ఎంఇఒ-1గా నియమిస్తూ విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్దేవి తెలిపారు.


తల్లిపాలు శ్రేయస్కరం

పలాస : పుట్టిన బిడ్డకు తల్లి పాలు శ్రేయస్సుకరమని, ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు తాగించాలని అంగన్వాడీ కార్యకర్తలు కె.జ్యోతి, బి.నీలవేణి, జి.ధనలక్ష్మి అన్నారు. మండలంలోని మొగిలిపాడు అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు పెట్టడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త కె.శ్రీదేవి, బాలింతలు చిన్నారులు, గర్భిణులు పాల్గొన్నారు.

రేషన్ కోసం గిరిజనుల పాట్లు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

గిరిజన గ్రామాలకు అందాల్సిన రేషన్ సరుకులు దూరపు ప్రాంతాలకు వెళ్లి తీసుకోవలసి వస్తుందని, దీనివల్ల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి వాహనం ద్వారా నిత్యవసర సరుకులు అందిఇవ్వాలని సభ్యులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రానా ఈశ్వరమ్మ అధ్యక్షతన ఆదివారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌టిసి సేవలు కొరవడుతున్నాయని, ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ హాజరు కావడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. అలాగే కోసమాల పిఎసిఎస్ ద్వారా రైతులకు ఎరువులు, రుణాలు అందిస్తామని కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు సమావేశంలో వెల్లడించారు. అలాగే వివిధ పద్దులపై సమీక్షించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విరమణ పొందిన ఎస్.తిరుపతిరావుకు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహ ప్రసాద్‌పండా, తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్ కుమార్, పాడి అప్పారావు, ఎంఇఒ ఎస్.దేవేందరరావు, ఎఒ దానకర్ణుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి ఈశ్వరమ్మ



ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్లాస్టిక్ రహత సమాజం లక్ష్యంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న డిఆర్ఒ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత పర్యావరణం అందించాలంటే ప్లాస్టిక్ నిషేదించాలన్నారు. ప్లాస్టిక్ 200 సంత్సరాలు అయినా కరగదని అన్నారు. అరసవల్లి జంక్షన్ నుంచి సూర్య మహల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగించడం వలన జరిగే అనర్ధాలను నాటక ప్రదర్శనను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ కార్యదర్శి పి.జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రజల్లో ప్లాస్టిక్ అనర్థాలపై విద్యార్థులు, యువత అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వాడడం వలన ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ నేటి యువత ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావాల కోసం అందరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ హరిమానస, రెడ్‌క్రాస్ సభ్యులు చైతన్య, రమణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దు

ప్రజాశక్తి- నందిగాం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న షణ్ముఖరావు

విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎం.షణ్ముఖరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 5న విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టండని యువగళం పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత అదానీ స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. స్మార్ట్ మీటర్లు ద్వారా ప్రజలను తీవ్రంగా దోపిడీ చేయడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదని, విధానం మార్చే కుట్ర ఇందులో ఇమిడి ఉందని అన్నారు. విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు అని, దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ అని అన్నారు. కార్యక్రమంలో పి.సాంబమూర్తి, డి.మల్లేశ్వరరావు, ఎం.దాలయ్య, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్లతో తరలిస్తున్న మట్టి

ఆపేదే లేదు... ఆపే వాళ్లే లేరు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండల పరిధిలోని బానోజీరావుపేట కొండని పిండి చేస్తున్న గ్రావిల్ మాఫియా గ్రావెల్ మట్టిని ఆదాయ వనరుగా మలుచుకుంటున్నారు. మండల పరిధిలో భానుజీరావు పేట గ్రామం ఒక మారుమూల ఉండటంతో ఈ గ్రావిల్ మాఫియాకి చీకటి సామ్రాజ్యంగా మారింది. వీటికితోడు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటం గమనార్హం. ఇటీవల అదే పంచాయతీ పరిధిలో ఎస్ఎంపురం పెద్ద చెరువులో విచ్చలవిడిగా తవ్విన మట్టి మాఫియా ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలతో కొన్ని రోజులు వేచి చూసి మళ్లీ తవ్వకాలకు తెర లేపారు. ఈ మాఫియా రెండు రోజులుగా పగలు, రాత్రి తేడా లేకుండా కొండను పిండి చేస్తూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో గ్రావిల్ తరలిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో సందేహంగా మారింది. ఈ తవ్వకాల వెనుక ఉన్న ఆ రాజకీయ సూత్రధారి ఎవరన్నది తెలిసి తెలియనట్టుగా ఉంటున్నారని, ప్రజా సమస్యలు తీర్చే నాయకులు కరువయ్యారని, ప్రజాధనాన్ని దోచుకునే నాయకులు తయారయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు చొరవచూపి ఈ తవ్వకాలని నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

రేపు విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా

ప్రజాశక్తి- పలాస

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని ఈ నెల 5న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేపడుతున్నామని, దీనిని విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు ఎన్.గణపతి పిలుపునిచ్చారు. ప్రజలపై భారాలు మోపే స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన కాశీబుగ్గ సూదికొండ, పలు ప్రాంతాల్లో ఆదివారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అదానికి లాభాలు చేకూర్చేందుకు విద్యుత్ సంస్కరణలు తెచ్చి వినియోగదారులపై భారాలు బలవంతంగా రుద్దడం సరైందికాదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.అజయ్‌కుమార్, తెప్పల రాజు, జె.లోకనాథం, యు.రాజు, ఎం.నిర్మల, కె.సుహాసిని, టి.సిమ్మయ్య పాల్గొన్నారు.



ఎన్నికైన యూనియన్ నాయకులు

ఆటో యూనియన్ అధ్యక్షునిగా ప్రకాశరెడ్డి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం బిఎస్ఎస్ ఆటో యూనియన్ అధ్యక్షునిగా నీలాపు ప్రకాశరెడ్డి (చిన్న) ఎన్నికయ్యారు. ఆటో యూనియన్ కార్యాలయంలో మాజీ ఆటో యూనియన్ అధ్యక్షులు కొండా శంకరరెడ్డి, అనపాన భూరాగిరెడ్డి అధ్యక్షతన ఆదివారం యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుని పదవికి ప్రకాష్, చంటి పోటీ పడ్డాడు. ప్రకాష్‌కి 102 ఓట్లు రాగా, చంటికి 39 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షునిగా ఎస్.మాధవరెడ్డి, సెక్రటరీగా కె.తులసి, ట్రెజర్‌గా మధు, జాయింట్ సెక్రటరీగా పిసి సాహు ఎన్నికయ్యారు.

శరవేగంగా కాలువ నిర్మాణం

కొత్తూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో రహదారిపై మురుగునీరు గత ఆరేళ్ల నుంచి రోడ్డుపై ప్రవహించింది. దీంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే ఈ ప్రధాన రహదారిపై అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ విషయం పై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ స్థానికులతో కలిసి బైటాయింపు, ఆందోళనలు, ధర్నాలు చేపట్టారు. దీనిపై కూటమి ప్రభుత్వం స్పందించి స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కృషితో రూ.26 లక్షలు నిధులు మంజూరు చేయించారు. దీంతో ఇటీవల పనులు ప్రారంభించి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. స్థానికులు ప్రధాన సమస్య తీరనుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నిర్మిస్తున్న కాలువ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

యూత్‌క్లబ్ సేవలు విస్తృతం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

శ్రీ మహాలక్ష్మి యూత్ క్లబ్ సేవలు నియోజకవర్గం పరిధిలో విస్తృతం చేయాలని శ్రీమహాలక్ష్మి యూత్‌క్లబ్ వ్యవస్థాపకులు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. యూత్‌క్లబ్ అధ్యక్షులు నడుకుదిటి తేజబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యూత్‌క్లబ్ ద్వారా బంటుపల్లి పంచాయతీలో మరుగుదొడ్లు, తాగునీరు, ఇంటింటి కుళాయి, ప్రజా ఆరోగ్య కేంద్రం, లైబ్రరీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం యూత్ క్లబ్ స్థాపించి 12 ఏళ్లు అయిన సందర్భంగా కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో యూత్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు మన్నె కృష్ణానందం, సభ్యులు ముంగం శ్రీనివాసరావు, టి.అప్పలరాజు, టి.సతీష్, కె.సురేష్, గురాల రఘునాథ్, వెలిచేటి సురేష్ కుమార్, మన్నె వరహమూర్తి, జి.త్రినాథరావు, వెలిచేటి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయ,ఇ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోనారి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని కొండవూరు పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా యిప్పిలి చలపతి ఇంటి దగ్గర నుంచి శ్మశానం వరకు సుమారు 220 మీటర్లు సిమెంట్ రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నేళ్లుగా కొండవూరు పంచాయతీ ప్రజలు ఎదురు చూస్తున్న ఈ సిమెంట్ రోడ్డు పనులు ఎమ్మెల్యే గౌతు శిరీష సహకరించారని అన్నారు. సుమారు రూ.7 లక్షలు నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సూళ్ల చిట్టిబాబు, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లండ ధనరాజ్, టిడిపి నాయకులు కోనారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

గ్రంథాలయంలో పుస్తక పరిచయం

లావేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పుస్తక పరిచయం కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సిటిజన్ పి.మల్లేశ్వరరావు పుస్తకం, రచయిత, సంపుటి, ప్రచురణ కర్త, తదితర అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. జితేంద్ర అనే విద్యార్థి తాను చదివిన పుస్తకం పరిచయం చేశాడు. అనంతరం గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు యోగాసనాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు టి.వీరభద్రుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న శ్రీదీక్షిత

బివికె విద్యార్థుల ప్రతిభ

కవిటి: విజయనగరం మహారాణిపేటలో భారతీయ విద్యా కేంద్రం నిర్వహించిన గణిత విజ్ఞాన మేళా, సంస్కృతీ మహోత్సవంలో బివికె విద్యార్థులు మెరిశారు. శిశువర్గ సంస్కృతి ప్రశ్నమంచ్‌లో బి.లయ, బి.నందిక, జి.ప్రణవ్ తొలి మూడు బహుమతి గెల్చుకోగా, కథ కథనంలో ఇంటెనుక ప్రణీత, బల్లెడ శ్రీదీక్షితలు తమ వర్గాల్లో మొదటి స్థానం సాధించారు. మట్టి బొమ్మల తయారీలో తోట చైతన్య, గ్రామీణ నృత్యంలో బృందం మొదటి బహుమతి పొందింది. వేదిక్ గణితం, సంస్కృతి బోధ ప్రశ్నమంచ్‌లో చరిష్మా, జీవన, వికాస్, చైతన్య, చైత్ర, స్రవంతి ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బల్లెడ కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు ఎం.అనిల్, దాశప్ప, జానకిరామయ్య, రాజశేఖర్ అభినందించారు.



నగదు అందిస్తున్న సభ్యులు

చిన్నారికి ఎస్‌జిఎఫ్ అండ

కవిటి: మండలంలోని కర్రిపుట్టుకకు చెందిన చిన్నారి కర్రి సంజన ఉదర సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, ఆమె వైద్య ఖర్చుల భారం మోపలేక కుటుంబం కష్టాలు పడుతోంది. ఈ విషయం మడియారిపుట్టుగ యువత ద్వారా తెలుసుకున్న ఎస్‌జిఎఫ్ సంస్థ తక్షణమే స్పందించింది. ఆదివారం గ్రామానికి చేరుకున్న సంస్థ సభ్యులు తక్షణ సాయంగా రూ.10వేలు చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ చిన్నారి ఆరోగ్యానికి మరింత సహాయం కావాల్సిన అవసరం ఉందని, ఇతర స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు ముందుకు రావాలని కోరారు.

అన్నమాచార్య సంకీర్తన గానం

శ్రీకాకుళం: స్వరాత్మక సంగీత విద్యాపీఠం శ్రీకాకుళం ఆధ్వర్యంలో పురుషోత్తమ నగర్ కాలనీలో వెలసియున్న శ్రీవరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో అన్నమాచార్య సంకీర్తనా గాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనా గాన యజ్ఞంలో భాగంగా ఆదివారం (37వ రోజు) కె.వి. ఉమామహేశ్వరరావు అన్నమాచార్య సంకీర్తనలను ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, రెడ్‌క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు, పి.వి.ఆర్.ఎం పట్నాయిక్, నిక్కు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో క్రీడాకారులకు పతకాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

విజయవాడ చెల్లుపతి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి తైక్వాండో ఓపెన్ నేషనల్ పోటీల్లో ఇచ్ఛాపురం తైక్వాండో శిక్షకులు పలు పథకాలు సాధించారు. పథకాలు సాధించిన చిన్నారులకు స్థానిక తైక్వాండో క్లాస్ ఆవరణలో బత్తిన కృష్ణయ్య అధ్యక్షతన ఆదివారం అభినందన సభ నిర్వహించారు. సబ్ జూనియర్ విభాగంలో పిలక లాస్యన్‌రెడ్డి, మహేష్, జోషిక, కృతిజ్ఞ, ఉపాసన బంగారు పతకాలు సాధించారు. భవిష్య, వర్షిని, సత్యశ్రీ, యశ్వంత్, సాయి సిద్ధార్థ, రజిత పథకాలు సాధించగా, సోనాక్షి, సాయి చాణిక్య, అభిరామ్, కాంస్య పథకాలు సాధించారు. సబ్ జూనియర్ రెగ్యులర్ కేటగిరీలో యశ్విత బంగారు, హర్షిని రజిత పథకాలు సాధించారు. క్యాడేట్ విభాగంలో పటాన దమ్యంతి బంగారు, చెన్నూరు జాహ్నవి రజిత పథకాలు సాధించారు. జూనియర్ విభాగంలో సిహెచ్.గిరి కాంస్య, సీనియర్ విభాగంలో అనపాన భువనేశ్వరి, రజిత, అనపాన డోలి కాంస్య పథకాలు సాధించారు. పూమ్సే విభాగంలో అనపాన డోలి రజిత, పిలక సత్యశ్రీ కాంస్య, ఆనం కృతజ్ఞ కాంస్య పథకాలు సాధించారు. కార్యక్రమంలో డాక్టర్లు వజ్రపు కీర్తన, శేషు యాదవ్, వార్డు కౌన్సిలర్లు పిలక విజయ్, భాస్కర్‌రెడ్డి, సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల తిరుపతి, యువ సూర్య ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాంబాబు, ఉప్పాడ ఆనంద్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఎల్.సి.రావు, ప్రభుత్వ బాలుర పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆసిలత, సీనియర్ క్రీడాకారులు నీలపు శ్రీను పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న నాయకులు

కరదీపికలపై టీచర్ల మండిపాటు

సహాయ నిరాకరణకు సిద్ధం

ప్రజాశక్తి- టెక్కలి

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు అందించే కరదీపికలు అమలుపై ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. ఒక్కో తరగతికి ఒక్కొక్క కరదీపికను సబ్జెక్టు వారీగా అందించి పాఠ్యాంశం పూర్తయిన వెంటనే వాటిని నింపి నోట్ తయారు చేయాలి. ఆ నివేదిక తయారు చేయాలనే నిబంధనలు విధిస్తూ అందించిన కరదీపికలు చూస్తుంటే ఉపాధ్యాయుల వెన్నులో వణుకుపుడుతుంది. కొద్ది రోజుల క్రితం సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులకు కరదీపికలు అందించారు. విద్యార్థులకు బోధించే పాఠాలను ఎప్పుడు ఏ సమయంలో బోధించాలి, అందుకు ఉపాధ్యాయుడు కేటాయించుకునే సమయం, ఒక్కొక్క పాఠం బోధించే విధానంపై సూచనలు చేశారు. ప్రతి పాఠ్యాంశమూ బోధన చేసిన వెంటనే టీచర్స్ డైరీ పేరుతో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాసి సిద్ధం చేసుకోవాలి. సబ్జెక్టుల వారీగా వీటిని అందజేస్తారు. అయితే కరదీపికలో పేర్కొన్న మాదిరిగానే పాఠ్యాంశ బోధన ఉపాధ్యాయుడు చేయాలంటే సాధ్యం కాని పని. విద్యార్థి సామర్థ్యాన్ని బట్టి తరగతి అనుకూలత బట్టి విద్యార్థికి పాఠ్యాంశ బోధన చేయగలిగే ఉపాధ్యాయులు కరదీపికను అమలు చేయాలంటే సిలబస్‌లు కూడా పూర్తి చేయలేని పరిస్థితి. కాగా, ఉపాధ్యాయులు పాఠ్యాంశ బోధనా ఏ విధంగా చేపట్టాలో అన్న విషయాన్నీ కరదీపికలో పొందుపరచడం చూస్తుంటే ఉపాధ్యాయుల పనితీరుపై విద్యాశాఖకు నమ్మకం లేదా? లేక ఉపాధ్యాయులకు బోధన చేయడం చేత కాదా అన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

కళా పరామర్శ

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన రణస్థలం మాజీ జెడ్‌పిటిసి గొర్లె లక్ష్మణరావు ఎచ్చెర్ల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిందే. గొర్లె లక్ష్మణరావు కుటుంబాన్ని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కష్టపడేవారని, రాత్రి, పగలు తేడా లేకుండా ఎన్నికల్లో తిరిగి కూటమి అభ్యర్థుల గెలుపునకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. లక్ష్మణరావు సోదరుడు రామారావు, మామ మీసాల మౌళీ తదితర కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు లంక శ్యామలరావు, పిషిని జగన్నాథం నాయుడు, వంశీ, గొర్లె సాయి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణరావు కుటుంబాన్ని పరామర్శించిన కళావెంకటరావు



రోడ్డుపైనే వదిలేసిన చెట్టు కొమ్మలు

కొమ్మలు కొట్టారు సరే...

టెక్కలి : టెక్కలి పట్టణంలోని పలు వీధుల్లో ఉన్న చెట్ల కొమ్మలను కొట్టిన విద్యుత్ శాఖాధికారులు వాటిని తరలించడంలో శ్రద్ధ చూపకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నేళ్లుగా రోడ్డు కిరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు పెరగడమతో విద్యుత్ తీగలకు అవి తాకి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పెరిగిన విద్యుత్ కొమ్మలు గాలికి వీయడమతో వైర్లను తాకి ట్రాన్స్‌ఫార్మర్లు మర్మతులకు గురైన పరిస్థితీ ఏర్పడుతున్నాయి. అయితే విద్యుత్ వైర్లకు చెట్టు కొమ్మలు తగులకుండా ఉండేందుకు సంబంధిత శాఖాధికారులు యుద్ధప్రాతిపదికన చెట్టు కొమ్మలు నరికివేశారు. వాటిని రోడ్డుపైనే గడచిన రెండు రోజులుగా విడిచిపెట్టడంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు, నడకదారులు ఆడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలు వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. నరికిన చెట్టు కొమ్మలు తరలించే బాధ్యత వారిపై ఉన్నా పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రమం వ్యక్తం చేస్తున్నారు.

వెల కట్టలేనిది స్నేహం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ బంధాల విలువలు తెలియజేసేందుకు స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానశాఖ అధికారి రత్నాల వరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో తీయనిది, అతి మధురమైనది స్నేహం మాత్రమేనని, జీవితంలో మనిషి మరువలేనిది, కష్టాల్లో, సుఖాల్లో నిలిచి ఉండేది నిజమైన ప్రాణ స్నేహితులు మాత్రమేనన్నారు. స్నేహగీతం ద్వారా సామాజిక సేవలు మరింత రెట్టింపుగా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో స్టార్‌వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, పీజీ గుప్తా, గుడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



స్నేహితుల దినోత్సవం నిర్వహిస్తున్న స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు



ఆత్మీయ కలయికలో పూర్వ విద్యార్థులు

వెల్లివిరిసిన స్నేహబంధం

ప్రజాశక్తి- కవిటి

నాలుగు దశాబ్దాల పాటు గూడుకట్టుకున్న మధుర స్మృతులు పల్లవించాయి. ఆనాటి చిలిపి అల్లర్లు, చిన్ననాటి తీపి గురుతులు నెమరువేసుకున్న వారంతా ఒక్కసారి గతంలోని జారుకున్నారు. ఉరుకుల పరుగుల జీవితాన్ని కాసేపు పక్కన పెట్టిన వారంతా ఉబికివస్తున్న సంతోషాన్ని సందడిగా ఆస్వాదించారు. ఆడారు.. పాడారు ఆనందడోలికల్లో తేలియాడారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఎర్ర విశ్వనాథం, పిఎం సూర్యనారాయణ, జి.మోహనరావు, అప్పారావు, పి.చంద్రశేఖర్‌లను సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. 1984 నుంచి 1990 వరకూ కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికతో ఆ ప్రాంగణంలో స్నేహబంధం వెల్లివిరిసింది.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లోంపిటి నరపసింహమూర్తి అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, స్థానిక సురంగి రాజా మైదానంలో నీడను ఇచ్చే, ఔషధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని వాతావరణ కాలుష్య నివారణకు తోడ్పాడాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి స్నేహతులకు అందజేశారు. కార్యక్రమంలో ఉమాశంకర్, బత్తుల వెంకటరమణ, యోగి, దక్కత గోపి, బుజ్జి, వెంకటరావు, లోహిదాస్, రఘు, బబ్బుల పాల్గొన్నారు.



మొక్కలతో క్లబ్ సభ్యులు

అక్రమ నిర్మాణాలపై స్పందించాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

నరసన్నపేట పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో, పత్రిల్లో వస్తున్నాయని, అదికారులు స్పందించి తొలగించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలగ ప్రవీణ్ కుమార్ కోరారు. నరసన్నపేట కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలన్నారు. రాజకీయ ప్రాభల్యానికి ఏ ఒక్కరికీ అవకాశం ఇవ్వకూడన్నారు. పట్టణంలోని చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే భావితరాల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుందన్నారు.

వైసిపి నాయకులపై ప్రజల్లో విశ్వాసం లేదు

ప్రజాశక్తి- పొందూరు

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంటే మోసం గ్యారెంటీ అంటూ ప్రజల్లోకి వెళ్తున్న వైసిపి నాయకులపై ప్రజలకు ఏమాత్రం విశ్వాసం లేదని మండల టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసిపిని, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని, వైసిపి నాయకులను రాష్ట్ర ప్రజలు ఏమాత్రం నమ్మడం లేదన్నారు. కనీసం వార్డుమెంబరు కాని ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్‌ను నియోజకవర్గ ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. అత్యంత అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబును, ఎమ్మెల్యే రవికుమార్‌ను విమర్శించేస్థాయి, ప్రశ్నించే అర్హత చింతాడకు లేదని అన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్, మాజీ ఎఎంసి చైర్మన్ అన్నెపు రాము, తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి బలగ శంకరభాస్కర్, పట్టణ అధ్యక్షులు అనకాపల్లి చినరంగ, జనసేన జిల్లా కార్యదర్శి కొంచాడ చిన్నంనాయుడు, సీనియర్ నాయకులు బాడాన గిరి, చింతాడ కృష్ణవాసు దేవరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు



రణస్థలం : యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కిరణ్ కుమార్

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి- రణస్థలం

రక్తదానం..మహాదానమని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని సీతంవలసలో వైసిపి స్టూడెంట్ వింగ్ ఎచ్చెర్ల నియోజకవర్గ అధ్యక్షులు ముద్దాడ రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం శ్రీకాకుళం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సీతంవలస, గొల్లపేటకు చెందిన యువకులు రక్తదానం చేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కిరణ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మరొకరి జీవితాన్ని నిలబెట్టవచ్చునన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని కిడ్స్ ఆస్పత్రి అధినేత డాక్టర్ వినోద్ అన్నారు. పట్టణంలోని సువ్వారి కళ్యాణ మండపంలో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, డాక్టర్ వినోద్ కిడ్స్ ఆస్పత్రి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 85 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్. సుధాకర్, డాక్టర్ పి.తాతయ్య, డాక్టర్ సీపాన హేమ మోహన్, కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్నా, యువకులు నవ్య, కృష్ణ, దీప, బగాది నేతాజీ, బమ్మిడి రాము తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిల ఐక్యతకు ప్రతీకగా స్థూపం

ప్రజాశక్తి- కవిటి

ఇచ్ఛాపురం జోన్ (పూరి, గంజాం, శ్రీకాకుళం) రెడ్డిక మహాజన పురోభివృద్ధి సంఘం ఆధ్వర్యాన రెడ్డిల ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా స్థూపం నిర్మిస్తామని ఆ సంఘ పెద్దలు తెలిపారు. ఈ మేరకు మండలంలోని కొత్త కొజ్జిరియాలోని రెడ్డిల సంఘ భవన ప్రాంగణంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఈ స్థూపం రెడ్డిల సంఘానికి శతాబ్ది సంవత్సరాన్ని గుర్తుచేసే చిహ్నంగా నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ నిర్మాణాన్ని 100 రోజుల్లో పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అనంతరం రెడ్డిక సంఘ వందేళ్ల ఘనోత్సవాలను నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో దక్కత తిమ్మరసురెడ్డి, డాక్టరు త్రినాథ్‌రెడ్డి, ఆశీ చిరంజీవిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్‌రెడ్డి, దేవదాస్ రెడ్డి, దూపాన సూర్యనారాయణ రెడ్డి, శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, చిట్టిబాబు, ఆసీ లీలారాణి రెడ్డి, దక్కత ఢిల్లీరావు రెడ్డి, ఆసి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సంఘ పెద్దలు



పలాస : పత్రిక ప్రతులను దహనం చేస్తున్న టిడిపి నాయకులు

పత్రిక ప్రతుల దహనం

ప్రజాశక్తి- పలాస

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, భర్త వెంకన్న చౌదరిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని టిడిపి నాయకులు హితవు పలికారు. ఎమ్మెల్యే, ఆమె భర్తపై ఒక పత్రిక, ఛానెల్ దుష్ప్రచారం చేస్తోందని పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఆదివారం దిన పత్రిక ప్రతులను ఆదివారం దహనం చేశారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, బి.నాగరాజు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : ఒక పత్రిక ప్రతులను టిడిపి మండల అధ్యక్షుడు సురాడ మోహనరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ హేమబాబు చౌదరి, టిడిపి నాయకులు అరసవల్లి ఉమామహేశ్వరరావు, శాంతమూర్తి, గొనప నిరంజన్ అంబటి రామకృష్ణ, తిమ్మల కృష్ణ పాల్గొన్నారు.

వితంతువులకు భరోసా

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లతో వితంతు మహిళలకు భరోసా కల్పించడమైందని మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద 23 వార్డుల్లో నూతనంగా మంజూరైన 79 పింఛన్లను లబ్ధిదారులకు నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘంలో నూతనంగా 78 వితంతు పింఛన్లు, ఒక డయాలసిస్ పింఛను మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, సంపదరావు మురళీ, బోర గోవిందరావు, నాగళ్ల మురళీధర్ యాదవ్, బోయిన సునీత, గుడ్ల రాజ్యలక్ష్మి, పాతిన రమణ తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపిపి ప్రమీల



పురస్కారాన్ని అందుకుంటున్న సభ్యులు

లయన్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి- పలాస

విశాఖపట్నం రామ్ నగర్‌లో 2024-25 ఏడాదికు సంబంధించిన లయన్స్ క్లబ్ అవార్డుల ప్రదానోత్సవంలో పలాస-కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హనుమంతు ఎండుదొర, ప్రధాన కార్యదర్శి టి.మాధవరావు, కోశాధికారిగా నెమలిపురి అప్పారావు సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అప్పటి గవర్నర్ ప్రొఫెసర్లు ఎన్.వి.బి.ఎస్.ఎస్.ప్రసాద్, ప్రథమ గవర్నర్ కె.వి..సుబ్బరాజు, రెండో గవర్నర్ నున్న శ్రీనివాసరావు అవార్డు ప్రదానం చేశారు. క్లబ్ సీనియర్ సభ్యులు, కో-ఆర్డినేటర్ లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి స్వీకరించారు. జోన్ చైర్మన్ రోణంకి సింహాచలం ప్రత్యేక పురస్కారం అందుకున్నారు.

డివిజన్ అధ్యక్షునిగా రామకృష్ణ

ప్రజాశక్తి- కవిటి

పలాస డివిజన్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షునిగా బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డివిజన్ కార్యదర్శిగా సుందరాడ ఎర్రన్నాయుడు, కవిటి మండల కౌన్సిలర్‌గా ఎస్.శ్రీధర్, ఇచ్ఛాపురం కౌన్సిలర్‌గా ఎస్.విశ్వనాథం, సోంపేట కౌన్సిలర్‌గా అనంతరావు, కంచిలి ఒరియా కౌన్సిలర్‌గా భాస్కర్ పాడి, కౌన్సిలర్‌గా తారకేశ్వరరావు, పలాస కౌన్సిలర్‌గా వీర్రాజు ఎంపికయ్యారు. వీరికి డివిజన్‌లోని ప్రధానో పాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



రామకృష్ణ

పశువులకు వ్యాక్సిన్

సోంపేట: గ్రామాల్లో చేపడుతున్న పశువుల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు కోరారు. మండలంలోని పలాసపురం పంచాయతీ లక్కవరంలో ఆదివారం పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పశువులకు పలు వ్యాధులు సోక్కకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఎంపిటిసి పి.రాము పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ జోగారావు